క్లుప్తంగా

అఖండ హరినామ సప్తాహం ప్రారంభం

ఇచ్చోడ: మండలంలోని నవేగావ్‌లో ఆదివారం అఖండ హరినామ సప్తాహం ప్రారంభించారు. వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతీ రోజు ఒక్కక్క మహరాజ్ ద్వారా ఆధ్యాత్మిక ప్రవచనలు ఉంటాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక చింతనకు పాత్రులు కావాలని కోరారు.

గురుకుల ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ


తనూష్


పార్థసారథిలు

బజార్‌హత్నూర్: మండల కేంద్రానికి చెందిన గుంజాల తనూష్, చట్ల పార్థసారథిలు గురుకుల పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలలో సీటు సాధించారు. విద్యార్థులను ఆదివారం శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వొర్సి వెంకట రమణ, ఉపాధ్యాయులు అభినందించారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

తలమడుగు: మండలంలోని సుంకిడి గ్రామంలో చలివేంద్రాన్ని ఆదివారం మాల సంక్షేమ సంఘం నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రజలు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, ప్రవీణ్, ప్రశాంత్, బోండ్ల మల్లేష్, కాడే శ్రీనివాస్, కృష్ణ, రమాకాంత్, శశికాంత్, మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.

నలుగురిపై కేసు

ఆదిలాబాద్‌టౌన్: గంజాయి విక్రయదారుడితో పాటు సేవించిన వారిపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ చెరువు ప్రాంతంలో నలుగురు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారు. వీరికి ఆదిలాబాద్ పట్టణంలోని తాటిగూడకు చెందిన షేక్ కలీమొద్దీన్ గంజాయి విక్రయించాడు. పోలీసులకు పక్కా సమాచారం రావడంతో ఎస్సై అశోక్ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. దాడిచేసి వారిని పట్టుకున్నారు. గంజాయి సేవించిన వారిలో అలాలి ఆనంద్, అజరుల్లా ఖాన్, షేక్ ఫారుఖ్‌లను పట్టుకోగా, రౌషన్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. గంజాయి విక్రయించిన షేక్ కలీమొద్దీన్‌ను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వీరి నుంచి 300 గ్రాముల గంజాయితో మూడు సెల్‌ఫోన్‌లు, ఒక బైక్ సీజ్ చేసినట్లు వివరించారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

నేరడిగొండ: మేత కోసం వెళ్లిన ఆవు వాగులో నీళ్లు తాగుతుండగా విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన ఘటన ఆదివారం మండలంలోని కుంటాల(కె) గ్రామంలో చోటుచేసుకుంది. విశ్లావత్ వినోద్ కుమార్‌కు చెందిన ఆవు మేత కోసం వెళ్లి గ్రామ సమీపంలోని వాగులో విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందినట్లు రైతు వాపోయాడు. కొంతమంది రైతులు పంటలకు నీరందించేందుకు వాగులో విద్యుత్ పంపు సెట్లు వేశారు. అయితే వాటి విద్యుత్ తీగలు తగిలి మృతి చెందినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

ఘనంగా మాజీ మంత్రి సీఆర్‌ఆర్ జయంతి


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: మాజీ మంత్రి చిలుకూరి రామచంద్రారెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రజాసేవ భవన్‌లో నాయకులు, కార్యకర్తలు సీఆర్‌ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన నాయకుడిగా సీఆర్‌ఆర్ గుర్తింపు తెచ్చుకున్నారని మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబర్ రావు పాటిల్ పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. రిమ్స్ ఆస్పత్రి కోసం సీఆర్ ఆర్ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంతోష్ రావు, పట్టణ అధ్యక్షుడు నగేశ్, నర్సింగ్, సామ రూపేష్ రెడ్డి, భోజారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా రాములోరి కల్యాణం


బేలలో సీతారాముల కల్యాణోత్సవం


ఆదిలాబాద్: శోభాయాత్రకు భారీగా తరలివచ్చిన యువత


ఆదిలాబాద్: శోభాయాత్రను పర్యవేక్షిస్తున్న ఎస్పీ


ఇంద్రవెల్లి: శోభాయాత్ర నిర్వహిస్తున్న స్వాములు


ఆదిలాబాద్: పూలమాలలతో నృత్యం చేస్తున్న జంట

అంతా రామమయం.. సర్వం శ్రీరామ నామ జపం.. వైభవంగా శ్రీ సీతారామచంద్ర కల్యాణోత్సవాలు.. ప్రత్యేక పూజా కార్యక్రమాలు.. ఎటు చూసినా.. పండుగ వాతావరణం. శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా వ్యాప్తంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ వైభవోపేతంగా పరిణయ ఘట్టం నిర్వహించారు. ఆలయాలు రామ నామస్మరణతో మార్మోగాయి. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్ శ్రీ కోదండ రామాలయంలో, భోరజ్ మండలంలోని పిప్పర్‌వాడ రామాలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రత్యేక పూజలు చేశారు. సొనాల మండల కేంద్రంలోని రామాలయంలో సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు. తాంసి మండలంలోని కప్పర్లలో నిర్వహించిన కల్యాణంలో ఎంపీ గోడం నగేశ్ పాల్గొన్నారు. ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠం నుంచి భారీ ఎత్తున శ్రీరాముని శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రను ఎంపీ గోడం నగేశ్, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మఠాధిపతి యోగానంద సరస్వతి ప్రారంభించారు. – సాక్షి, నెట్‌వర్క్


ఆదిలాబాద్‌రూరల్: పూజలు నిర్వహిస్తున్న దంపతులు


నేరడిగొండ: వడూర్ రామాలయంలో..


బోథ్: పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే


నార్నూర్: శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు


తలమడుగు: కల్యాణానికి హాజరైన భక్తులు


ఆదిలాబాద్‌రూరల్: కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు


ఇచ్చోడ: తాళిబొట్టు చూపిస్తున్న పండితుడు

పండుగలు ఐక్యతకు ప్రతీకలు

• బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: పండుగలు సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీకలని, అలాంటి పండుగలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా మండల కేంద్రంలో గల శబరిమాత ఆశ్రమం వద్ద ఏర్పాటు చేసిన సీతరాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, తెలంగాణ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, భక్తులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు భూమిపూజ

నేరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సోమవారం ఉదయం 9 గంటలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమిపూజ చేస్తారని మండల కన్వీనర్ శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం 11 గంటలకు కుమారి నుంచి గాజిలి, గాంధారి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తారని పేర్కొన్నారు.

బోథ్: మండల కేంద్రంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన శోభాయాత్రను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. యువకులతో కలిసి నృత్యం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తాంసి: ప్రతిఒకరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని పొన్నారి గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద రూ.5 లక్షలతో నిర్మించే షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం హైమాస్ట్ విద్యుత్ దీపాలను ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు గంధం రమణ, రఘు, అశోక్, తిరుమల్ గౌడ్, కేదారేశ్వర్ రెడ్డి, రజనీకాంత్ పాల్గొన్నారు.

పరామర్శ

నేరడిగొండ: మండలంలోని తేజపూర్ గ్రామానికి చెందిన నల్ల లక్ష్మణ్ తండ్రి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చలివేంద్రం ప్రారంభం

బోథ్: సొనాల మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం ప్రారంభించారు. మండలానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సంధ్యారాణి, నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరు మహిళల మెడలో నుంచి పుస్తెలతాడు చోరీ

ఆదిలాబాద్‌టౌన్: సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయాలకు వచ్చిన ఇద్దరు మహిళల మెడలో నుంచి పుస్తెల తాడు చోరీకి గురైనట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలో తిర్పెల్లి కాలనీకి చెందిన ఠాకూర్ నర్మద తిర్పెల్లిలోని బ్రహ్మణ్ సమాజ్ రామాలయంలో, మావలకు చెందిన బరపటి సుమ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనగా ఠాకూర్ నర్మద మెడలో నుంచి రెండు తులాల బంగారపు పుస్తెల తాడు, సుమ మెడలో నుంచి 18 గ్రాముల పుస్తెలతాడును గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

పిప్పర్‌వాడ రామాలయం వద్ద..

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): భోరజ్ మండలంలోని పిప్పర్‌వాడ రామాలయంలో ఆదివారం సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు జరిగాయి. పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం చేస్తున్న క్రమంలో ఇద్దరు మహిళల మెడలో నుంచి బంగారు గొలుసులు చోరీకి గురైనట్లు జైనథ్ సీఐ సాయినాథ్ తెలిపారు. పిప్పర్‌వాడకు చెందిన లక్ష్మి మెడలో నుంచి 2 తులాల బంగారం, అదే గ్రామానికి చెందిన నాగమ్మ మెడలో నుంచి 3 తులాల బంగారం అపహరణకు గురైంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సన్మానం

నార్నూర్: ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనా పెందూర్ సంతోష్‌ను ఆదివారం గాదిగూడ మండలంలోని లోకారి(కే) గ్రామంలో ఆదివాసీ విద్యార్థి మండల శాఖ, ఎస్‌ఎఫ్‌ఐ సంఘాలతో పాటు హ్యూమన్‌రైట్స్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం మండలాధ్యక్షుడు మధు, హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరప గంగారాం, కుంరం సలాం పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

• మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

నార్నూర్: భారత రాజ్యాంగాన్ని పరిరక్షణ అందరి బాధ్యత అని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. ఆదివారం గాదిగూడ మండలంలోని కొత్తపల్లి-(జీ), మేడిగూడ గ్రామాల్లో నిర్వహించిన జై బాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నియంతృత్వ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్న బీజేపీ ప్రభుత్వ విధానాలను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలకు సరైనా న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో గాదిగూడ మండలాధ్యక్షుడు గెడం పరుసురాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మారోతి, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: కేంద్రంలోని బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు జరుగుతున్నాయని, ఆర్‌ఎస్‌ఎస్ ఆలోచన విధానంతో రాజ్యాంగంలోని హక్కులను కాలు రాస్తున్నారని బోథ్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. ఆదివారం ఉండం గ్రామం నుంచి సుంకిడి వరకు జై బాపు జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. భారతదేశంలో రాజ్యాంగానికి ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, బాబన్న, మాజీ ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్, బద్దం పోతిరెడ్డి, సాయికిరణ్, వెంకన్న యాదవ్, కమలాకర్, రమేశ్‌రెడ్డి, నడిపెన్న, దేవన్న, బాబు ఖాన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం


ఇచ్చోడ: జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు


ఇంద్రవెల్లిలో..

ఇచ్చోడ: అన్నివర్గాల అభ్యున్నతే ధ్యేయంగా బీజేపీ పని చేస్తుందని మండల అధ్యక్షుడు రమేశ్ అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయం ఎదుట బీజేపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గుమ్మడి భీంరెడ్డి, కొల్లూరి చంద్రశేఖర్, కధంబాబా రావు, అంబేకర్ పాండురంగ్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆరెల్లి రాజలింగు, రాథోడ్ రాధిక, ఆర్క ఖమ్ము, దేవ్‌పూజే మారుతి, తుకారం, దిలీప్ పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని దేవాపూర్ గ్రామంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. దేశం అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. దాతాజీ కిరణ్, ఆడెపు శ్రీనివాస్, శానం శ్రీనివాస్, రేగుల మోహన్, పిట్ల శేఖర్, పోరన్ల రాములు, పోతుగంటి అశోక్, శాగంటి విష్ణు, శ్రీనివాస్, బుచ్చి బాబు, సాయి, విష్ణు, ప్రదీప్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

ఎస్సీకాలనీ అభివృద్ధికి నిధులు మంజూరు

ఇచ్చోడ: మండల కేంద్రంతో పాటు అడేగామ ఎస్సీ కాలనీల అభివృద్ధికి రూ. 10 కోట్లు మంజూరు చేయనున్నట్లు కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు. ఎస్సీ కాలనీల అభివృద్ధికి ఇప్పటికే ఉపాధిహామీ నిధుల ద్వారా సీసీరోడ్లు నిర్మాణల కోసం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం నారాయణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆడే గజేందర్

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

ఆదిలాబాద్‌రూరల్: రాష్ట్రంలో అత్యధిక సామాజిక వర్గంగా ఉన్న ముదిరాజులు రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు సాగుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు ధారవేణి రాము, ప్రధాన కార్యదర్శి దార్ల రవి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని శాంతినగర్ చౌరస్తాలో ముదిరాజ్ సంఘం జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ జనాభాలో ప్రథమ స్థానంలో ఉన్న ముదిరాజులకు అన్ని రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. ముదిరాజులు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఉగాది నుంచి ప్రారంభమైన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జూన్ వరకు నిరంతరంగా సాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, సలేంద్ర శివయ్య, బొజ్జ నారాయణ, బొమ్మెన లక్ష్మన్న, నగేశ్, రాజేష్, వెంకటి, పోచన్న పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు

కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

ఆదిలాబాద్‌టౌన్: ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మంగం దీపక్, పెందూర్ తుకారాంలను ఎన్నుకున్నారు. అలాగే కార్యదర్శులుగా సందీప్, జనార్దన్, కోటేశ్వర్‌రావు, కోశాధికారిగా కుమ్ర కిషన్‌లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో మడావి జంగు, ఆత్రం పవన్, పెందూర్ త్రిమూర్తి పాల్గొన్నారు.